గణపురం : ధర్నా చేస్తున్న నాయకులను విరమింపజేస్తున్న పోలీసులు

టేకుమట్ల : మండలకేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఏటూరునాగారం : ఏవోకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాడ్వాయి : జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రుణమాఫీపై బీఆర్ఎస్ రణం

కాంగ్రెస్‌కు రైతుల శాపం తాకుతుంది

బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

కృష్ణకాలనీ, ఆగస్టు 22 : అధికార పార్టీ ఎమ్మెల్యేకు రుణమాఫీ చేసి, అసలైన రైతులకు షరతులతో కుచ్చుటోపీ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నదాతల శాపం తగులుతుందని బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో రైతులకు మద్దతుగా పార్టీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ముఖ్య అతిథిగా గండ్ర జ్యోతి హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు మోసం చేస్తున్న కాంగ్రెస్ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఏ ఒక్కటి అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేస్తానని వెళ్లినకాడల్లా దేవుళ్ల మీద ఒట్టేసి చెప్తున్నా అని చెప్పాడని, ఇప్పుడు ఆ ఒట్లు ఎటు పోయాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.లక్ష లోపు రుణమాఫీ చేస్తే రూ.15 వేల కోట్లు అయ్యాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల లోపు చేస్తున్నామంటూ కేవలం రూ.18 వేల కోట్లతోనే సరిపెట్టారని విమర్శించారు. తెలంగాణలో సఖ్యత, చేతకాని ప్రభుత్వం రాజ్యమేలుతుందన్నారు. ఇప్పటికైనా రైతులందరికీ రుణమాఫీ చేయాలని లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతులకు మద్దతుగా ధర్నా చేస్తున్న గండ్ర జ్యోతితో పాటు, పార్టీ నాయకులను భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ధర్నాలో కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మంగళపల్లి తిరుపతి, ముంజంపల్లి మురళీధర్, పార్టీ యూత్ అర్బన్ అధ్యక్షుడు బుర్ర రాజు, నాయకులు మందల విద్యాసాగర్ రెడ్డి, పోలవేణి ప్రసాద్‌యాదవ్, జాగరి అజయ్‌యాదవ్, బండారి రవి, సింగనవేణి చిరంజీవి, సానా సుధాకర్, మామిడి కుమార్‌యాదవ్, దుంద్ర కుమార్‌యాదవ్, ఎండీ కరీం, దేవేందర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, నలిగేటి రవి, యూత్ నాయకులు పూసల యుగేంద్రాచారి, రాకేశ్, ప్రవీణ్, అశోక్, తిరుపతి, మహిళా నాయకులు తిరుతమ్మ, భాగ్య, ముమ్మె పద్మ పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

పోలీస్ స్టేషన్ ఆవరణలో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, పార్టీ శ్రేణులు

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ధర్నా, రాస్తారోకోలు
- కాంగ్రెస్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- కొర్రీలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్
- హాజరైన పార్టీ నేతలు, కార్యకర్తలు, రైతులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రైతులకు మద్దతుగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ధర్నా, రాస్తారోకోలు, ర్యాలీలు చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల లోపు రుణాలన్నీ మాఫీ చేయాలన్నారు. పనికి రాని షరతులు పెట్టి పరేషాన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల వద్దకు పోలీసులు చేరుకుని విరమింపజేశారు. అనంతరం వారు ఆయా మండలాల్లోని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. – నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టం

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల : మండలకేంద్రంలో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల/ రేగొండ, ఆగస్టు 22 : రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసేవరకూ రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు గురువారం చిట్యాల మండలకేంద్రం, రేగొండ మండల కేంద్రంలోని పరకాల–భూపాలపల్లి జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ ఎలాంటి కొర్రీలు, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలన్నారు. వందశాతం రైతుల రుణాలు మాఫీ చేశామని సీఎం చెప్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో లేని సాంకేతిక సమస్యలు ఇప్పుడెందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. రైతులు ఓట్లేసింది కాంగ్రెస్ నాయకులకు బ్యాంకు, వ్యవసాయాధికారులకు కాదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా డబ్బులు కూడా జమ చేయాలని గండ్ర డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం అని హితవు పలికారు. కార్యక్రమాల్లో చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు అల్లం రవీందర్, కర్రె అశోక్‌రెడ్డి, పార్టీ యూత్ మండలాధ్యక్షుడు తౌటమ్ నవీన్, మడికొండ రవీందర్‌రావు, ఏరుకొండ రాజేందర్, పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, శ్రీనివాస్ నాయక్, చాడా ఆనంద్‌రెడ్డి, రఘు, గుమ్మడి శ్రీదేవి, సరోజన, మాజీ సర్పంచులు దామెర బోయిన నారాయణరావు, పుట్టపాక మహేందర్, తొట్ల ఐలయ్య, రేగొండ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, యువజన నాయకుడు సాంబారి సాయికుమార్, నాయకులు మాదాటి కర్ణాకర్‌రెడ్డి, కొల్గురి రాజేశ్వర్‌రావు, సామల పాపిరెడ్డి, ఎంఏ హమీద్, రహీం, రూపిరెడ్డి చంద్రారెడ్డి, అశోక్, మహేందర్, ప్రశాంత్, మండగాని నరేశ్, తడుక శ్రీకాంత్, ఎడ్ల అనూష్ రెడ్డి, కానుకంటి శ్రీనివాస్, రఘుసాల, తిరుపతిరావు, జూపాక నీలాంబరం, దగ్గు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చారి బడే నాగజ్యోతి

ములుగు, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల పేరుతో రుణమాఫీని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు గురువారం నాయకులు, కార్యకర్తలతో కలిసి జిల్లా కేంద్రంలో రైతు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకొని రైతు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే రుణమాఫీ చేస్తే అది రైతులకు అందరికీ చేసినట్లు అవుతుందా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతుకు రుణం ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు మాఫీ చేసేటప్పుడు ఎందుకు అడ్డు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, నాయకులు కందకట్ల సారయ్య, పోరిక విజయరామ్‌నాయక్, మాచర్ల ప్రభాకర్, జనారపు శ్రీను, గడ్డమీద భాస్కర్, గండి కుమార్, ఆకుతోట చంద్రమౌళి, ముడతనపెల్లి మోహన్, సానికొమ్ము ఆదిరెడ్డి, గజ్జి నగేశ్, భూక్యా జంపయ్య, దాసరి రమేశ్, ఆరేందుల కుమార్, కవ్వంపెల్లి బాబు, రాజాహుస్సేన్, అమర్‌సింగ్,రాజన్న, అంకూస్ పాల్గొన్నారు.

ములుగులో ర్యాలీ తీస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నాగజ్యోతి, నాయకులు

వెంకటాపూర్ : మండలకేంద్రంలో నినాదాలు చేస్తున్న నాయకులు

కన్నాయిగూడెం : రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు

వాజేడు : తహసీల్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వెంకటాపురం(నూగూరు) : ధర్నా చేస్తున్న నాయకులు

అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు

గోవిందరావుపేట, ఆగస్టు 22 : అర్హులైన దివ్యాంగులందరికీ సహాయ ఉపకరణాలను అందజేయనున్నట్లు డీడబ్ల్యూవో స్వర్ణలతాలెనినా తెలిపారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. గోవిందరావుపేట, తాడ్వాయి మండలాలకు చెందిన దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు చేశారు. అర్హులకు అలింకో సంస్థ ద్వారా ఉచితంగా ఉపకరణాలను అందించనున్నట్లు డీడబ్ల్యూవో తెలిపారు. ఎంపీడీవో జవహర్‌రెడ్డి, సీడీపీవో మల్లీశ్వరి, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోవాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం, ఆగస్టు 22 : విద్యార్థులు లక్ష్యాలను ముందుగానే ఎంచుకొని ఆ దిశగా ముందుకెళ్లాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం మండలంలోని గాంధీనగర్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగది, విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. డార్మెటరీ హాల్‌ను సందర్శించి వసతులను పరిశీలించారు. అనంతరం ఆరో తరగతి విద్యార్థినిమహంతీ స్వస్థ్యాను గణిత సమస్యలను అడుగగా ఆమె పూరించడంతో అభినందించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. కిచెన్ ఫ్లోరింగ్, మంచినీటి ట్యాంక్, ఆర్వో ప్లాంట్, ప్రహరీ, కంప్యూటర్ ల్యాబ్, అదనపు తరగతి గదులు కల్పించాలని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకరాగా పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. మండల ప్రత్యేక అధికారి నరేశ్, తహసీల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో భాస్కర్, ప్రిన్సిపాల్ స్వప్న ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

భూపాలపల్లి రూరల్ :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కలెక్టర్ అన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద' కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. మొక్కల ఆవశ్యకత తెలిసేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఐడీవోసీ కార్యాలయ ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సమీక్షల్లో మాట్లాడుతూ డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. గత సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు 27 కేసులు నమోదయ్యాయని, మళ్లీ అదే నెలల్లో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలతో సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి రోజూ వ్యాధులు నమోదుపై నివేదికలు అందజేయాలన్నారు. తక్షణమే ప్రాథమిక, కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించాలని, అనుమానిత కేసులకు ఎలీసా పరీక్షలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 47 ప్రైవేట్ దవాఖానలు ఉన్నాయని, వైద్య పరీక్షలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 225 అనుమానిత కేసులకు పరీక్షలు నిర్వహించామని, వాటిలో 9 డెంగీ, 2 మలేరియా కేసులను గుర్తించినట్లు తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా ఈ ఏడాది 26 లక్షల 130 మొక్కలు నాటాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 21 లక్షల 721 మొక్కలు నాటారని, మిగిలిన లక్ష్యాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటికి 1.60 లక్షల మొక్కలు లక్ష్యం కాగా 45,840 మాత్రమే నాటారని, వెంటనే మిగతావి నాటించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శనివారం మాస్ ప్లాంటింగ్ చేపట్టాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపాలిటికి 50 వేల మొక్కలు ఇవ్వాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ చెరువులు, కాలువల్లో ఈత మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీవో నరేశ్, అదనపు డీఆర్డీవో వసుమతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డీఎంహెచ్‌వో మధుసూదన్, ప్రధాన దవాఖాన పర్యవేక్షకుడు డాక్టర్ నవీన్, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొమురయ్య, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవి రాథోడ్, ఉమాదేవి, ప్రమోద్, జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఉద్యాన అధికారి సంజీవరావు, డీఏవో విజయ భాస్కర్, డీఎస్పీ నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

మా బ్యాంకు మాకు కావాలి

బ్యాంకు ఎదుట కన్నాయిగూడెం వాసుల ధర్నా

ఏటూరునాగారం, ఆగస్టు 22 : కన్నాయిగూడెం శాఖ పేరిట ఏటూనాగారంలో నిర్వహిస్తున్న పంజాబ్ నేషనల్ బ్యాంకు ను వెంటనే కన్నాయిగూడెం మండల కేంద్రానికి తరలించాలని కోరుతూ గురువారం బ్యాంకు ఎదుట రైతులు, గ్రామస్తులు ధర్నా చేశారు. మండలం ఏర్పడ్డ నుం చి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కన్నాయిగూడెంలోనే కొనసాగుతున్నాయని, బ్యాంకు మాత్రం ఏటూరునాగారంలోనే లావాదేవీలు నిర్వహిస్తుందన్నారు. బ్యాంకు లావాదేవీలకు ఖాతాదారులు 40కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా నాయకుడు పల్లా బుచ్చయ్య తెలిపారు. వెంటనే బ్యాంకును కన్నాయిగూడెంకు మార్చాలని జిల్లా కలెక్టర్, ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. రైతులు, బ్యాంకు ఖాతాదారులు, ఆయా పార్టీల నాయకులు నామ ని తిరుపతి, మాజీ ఎంపీటీసీ కావిరి రాంబాబు, బొగ్గుల నాగేశ్వర్‌రావు, ఎస్‌కే మహబూబ్, కోట రాములు, అరుణ్‌కుమార్, పొడెం లక్ష్మి, చిట్యాల సీత, మాణిక్యం పాల్గొన్నారు.

ములుగు రైతు బజార్ ఖాళీ

రోడ్డుపై ఏర్పాటు చేసిన కూరగాయల దుకాణాలు

ములుగురూరల్, ఆగస్టు 22 : ములుగు జిల్లా కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను వ్యాపారులు ఖాళీ చేసి రోడ్డుపైన వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ వ్యాపారులు మాట్లాడుతూ గొల్లవాడలో ఏర్పాటు చేసిన రైతు బజార్‌లో ఎలాంటి సౌకర్యాలు, మౌలిక వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. దీంతో తామే రైతు బజార్‌ను ఖాళీ చేసి రోడ్డుకు ఇరువైపులా తాత్కాలికంగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అధికారులు స్పందించి తమ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని కోరారు.

ఎంబీబీఎస్ ప్రవేశాలకు గ్రీన్‌సిగ్నల్

ములుగు మెడికల్ కాలేజీకి లభించిన ఎల్ఓపీ

ములుగు, ఆగస్టు22 (నమస్తే తెలంగాణ) : ములుగు మెడికల్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరంలో ఎంబీబీఎస్ ప్రవేశాలకు జాతీయ వైద్య మండలి అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గూగుల్ మీట్ ద్వారా మెడికల్ కాలేజీని తనిఖీ చేసిన జాతీయ వైద్య మండలి సభ్యులు కాలేజీలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ఇటీవల మెడికల్ కాలేజీకి అనుమతులు మంజూరు చేశారు. రెండు రోజుల క్రితం కాలేజీ ఏర్పాటుకు కావాల్సిన ఎల్ఓపీ(లెటర్ ఆఫ్ పర్మిషన్)ను సైతం ఫ్యాక్స్ ద్వారా పంపించారు. దీంతో ఈ విద్యా సంవత్సరంలో 50 ఎంబీబీఎస్ సీట్లకు మార్గం సుగమం అయింది. 50 సీట్లలో నీట్ ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకుల ఆధారంగా నేషనల్ లెవల్‌లో ఏడుగురు ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ప్రవేశాలు లభించనున్నాయి. ర్యాంకు ద్వారా సీట్లు పొందే విద్యార్థులు శుక్రవారం కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు పొందనున్నారు. మిగిలిన 43సీట్లు రాష్ట్రానికి చెందిన వివిధ జిల్లాలోని విద్యార్థులకు మెరిట్ ప్రకారం లభించనున్నాయి. ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన అనంతరం మరో నెల రోజుల్లో ములుగు మెడికల్ కాలేజీలో తరగతులు సైతం ప్రారంభం కానున్నాయి. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు కూడా పూర్తి కావస్తున్నాయి.

మొక్కలు నాటి సంరక్షించాలి

మహదేవపూర్, ఆగస్టు 22 : మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జడ్పీ సీఈవో విజయలక్ష్మి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వేడి పదార్థాలు అందించాలి

రేగొండ, ఆగస్టు 22 : పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినులకు వేడి పదార్థాలు అందించాలని డీఎంహెచ్‌వో మధుసూదన్ అన్నారు. గురువారం ఆయన మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల, లింగాలలోని ఎంజేపీ బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. లింగాల ఎంజేపీ విద్యార్థినికి డెంగీ జ్వరం రావడంతో ఆయన పాఠశాలలోని వంట, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఇన్‌చార్జి డీఏవోగా సురేశ్‌కుమార్

ములుగురూరల్, ఆగస్టు 22 : ములుగు జిల్లా వ్యవసాయశాఖ ఇన్‌చార్జి అధికారిగా సురేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన విజయ్‌చంద్ర మరిపెడ ఏడీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వర్ధన్నపేటలో ఏడీ సురేశ్‌కుమార్‌ను ములుగు ఏడీగా బదిలీ చేసి డీఏవోగా ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు.

పౌరసరఫరాల శాఖ డీఎంగా రాములు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 22 : పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌గా పీ రాములు, జిల్లా అధికారిగా కే శ్రీనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేటలో డీఎంగా పనిచేస్తున్న రాములు బదిలీపై జిల్లాకు వచ్చారు. అనంతరం వారు కలెక్టర్ రాహుల్‌శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బామ్మర్దిపై దాడి చేసిన బావ అరెస్టు

కాటారం, ఆగస్టు 22 : మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామంలో బామ్మర్ది సాయికుమార్‌పై దాడి చేసిన ఘటనలో అతని బావ కమ్మగోని ప్రణయ్‌ని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. తన భార్య కాపురానికి రాకపోవడానికి బామ్మర్ది సాయికుమార్ కారణమని కక్షగట్టిన ప్రణయ్ బామ్మర్దిపై మంగళవారం కత్తితో దాడి చేశాడు. బాధితుడు ప్రణయ్‌పై బుధవారం ఫిర్యాదు చేశాడన్నారు. కేసు నమోదు చేసుకొని గురువారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

రైతులకు రుణమాఫీ చేయాలని ధర్నా

ములుగరూరల్, ఆగస్టు 22 : పట్టా పాస్ బుక్ లేని రైతులకు రుణమాఫీ చేసి పహాణీల ఆధారంగా రుణాలను అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, అఖిల పక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ములుగు కలెక్టరేట్, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తాటి పాముల వెంకట్రాములు, జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు అమ్జద్‌పాషా, కొమురయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఆగస్టు 22 : కాటారం మండలం దేవరాంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ బండం రాజమణి అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఆమె ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, నాయకులు మందల లక్ష్మారెడ్డి, శ్రీలక్ష్మీచౌదరి, శేఖర్, మహేశ్, సమ్మయ్య ఉన్నారు.

ర్యాగింగ్ నిరోధక పోస్టర్ల ఆవిష్కరణ

ములుగురూరల్, ఆగస్టు 22 : పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్‌పోస్టర్లను గురువారం ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ తన కార్యాలయంలో ఓఎస్డీ మహేశ్ బాబా సాహెబ్ గీతేతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడిన వారితోపాటు ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యా సంస్థల్లో ఎవరైనా ర్యాగింగ్ భారిన పడితే 8712670120కు సమాచారమందించాలన్నారు. కార్యక్రమంలో సీఐ శంకర్, ఆర్ఐ వెంకటనారాయణ ఉన్నారు.

విధులకు హాజరుకాని వైద్యుడికి మెమో

తాడ్వాయి, ఆగస్టు 22 : మండలంలోని కొడిశాల పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య గురువారం తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ పీహెచ్‌సీ డాక్టర్ పవన్‌కుమ